# పాట విరిగి పోయేను

యర్రగుంట్ల సూర్యనారాయణమూర్తి



ప్రసాద్ మనస్సు మద్రాసు మెయిల్ కన్న త్వరగా పరుగెడుతూంది. తనలో కలుగుతున్న రొదలో చక్రాల చప్పుడు ఏమీ తెలియటంలేదు తను ఎంత పనిజేసేడు. తనభార్య చెంపపగిలేట్టుగా కొట్టేడు. తనకిప్పుడు ఆశ్చర్యంగావుంది - తనేనా అలా కొట్టింది! తను అలా ప్రవర్తించగలదని తనెప్పుడూ అనుకోలేదు. తనకెందుకి అశాంతి? ఎందుకో తనభార్య కావేరి తనని పూర్తిగా ప్రేమించటంలేదని తనకో బాధ. ఇలా నమ్మడానికి తగినన్ని కారణాలున్నాయా? ఏమో ఆ కారణాలు చాల స్వల్పం వెతికితే అర్థాలు దొరకొచ్చు. లేకుంటే ఆ ప్రవర్తన చాల సహజమే. మరి, ఇంతసు తన బుద్ధి అలా ఎందుకు పోవాలి?

ప్రసాద్ ఆ రెండు రోజుల్రకితం జరిగిన సంఘటన తల్చుకొని చాల పరితాపం చెందేడు లోతుగా ఆలోచిస్తే కావేరి తనని ఎంతగానో ప్రేమిస్తూంది; కాని భగవంతుడు ఆమెకివ్వని చలాకీతనం. ఆమెలో లోపిస్తే దానికి ఆమె ఎంతమాత్రం బాధ్యురాలుకాదు. తనెంత రాక్షసుడి లాగ ప్రవర్తించాడు ప్రసాద్ చాల సిగ్గుపడి పోయేడు. ఇంతకీ తను మనోరమతో చనువుగా తిరుగుతున్నాడని, 'ఎంత బంధువుల్నయినా అంతగా రాసుకుని తిరగాలా,' అని కావేరి సాధింపులు మొదలెట్టింది. అంతటితో తన మనస్సులోని అనుమానం, కసి, అసంతృప్తి ఒక్కసారిగా బ్రద్దలై నోటివొచ్చినట్టుగా కావేరినని, మాటమాట పెరిగి కావేరి చెంప చెళ్ళుమనిపించేను. కావేరి తనతో మరి మాట్లాడలేదు

ప్రసాద్ చాల ఏళ్ళొత్తాను వద్దాను గత ఆరేండ్ల తన వైవాహిక జీవితం తల్చుకుంటే అందులో అప్పుడప్పుడు చిన్న చిన్న కలహాలున్నప్పటికీ ఎన్నో మధుర స్మృతులు ఉన్నాయి కావేరి చాలా మంచిది. అప్పుడప్పుడు మొండిగా కసిగా ప్రవర్తించినప్పటికీ తను అనవసరంగ ఆవేశపడి పోయేడు. బండి మరోగంటలో తన ఊరు చేరుతుంది. తను ఇంటికి చేరేసరికి రాత్రి ఎనిమిదవుతుంది. వినోద్, తులసి పడుకునుంటారు. వెళ్ళగానే ఏమీ జరగనట్టు తను కావేరిని పలకరించి, కావేరి కిష్టమైన పచ్చంచు తెల్ల సిల్కు చీర యివ్వాలి. తను కొన్న సంపంగి పూలను దోసిట్లో పోయాలి. తను యికముందు కావేరిని మరింత ఆదరంగా చూచుకోవాలి. తనకు కావేరిపైనున్న అనురాగం మనస్సులోనే ఉంచుకోడం కాదు. బయటకు తెలియజేయాలి. అప్పుడే తమ దాంపత్య జీవితం మరింత మధురతమ మౌతుంది. ప్రసాద్ ఆలోచనలు మద్రాసు మెయిల్ కన్న త్వరగా పరుగిడుతున్నాయి.

ప్రసాద్ యింటికి చేరుకునేసరికి తాళం ఎదురైంది నిర్ఘాంతపోయేడు. పొరుగు సుభద్రమ్మ గారు తాళం చేవులిస్తూ చెప్పింది. కావేరి పిల్లల్ని దర్శి తీసుకుని నిన్ననే తన పుట్టింటికి వెళ్ళిపోయిందని. ప్రసాద్ యాంత్రికంగా ఇంట్లోకి ప్రవేశించేడు గదిలో బట్టలస్టాండు వెల్తిగా తన్ను చూసి నవ్వుతున్నట్టుంది. ఆ ఇంట్లో తను ఏకాకి. దిక్కుతెలియని పాడికినట్లే నాలుగు ప్రక్కలా చూచేడు డ్రస్సింగ్ టేబిల్ పైన అద్దానికి జేరగిలా పెట్టున్న ఉత్తరం అగుపించింది. వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో, అదరే చేతులతో ఆ ఉత్తరాన్ని తీసుకుని చేరువలోనున్న కుర్చీలో కూలబడి చదువ నారంభించేడు.

ప్రియమైన భర్తగారికి,

మీ అనుమతి తీసుకోకుండానే నేను పుట్టింటికి వెళ్ళిపోతున్నందుకు మీరు నన్ను క్షమించాలి. ఈ ఆరేండ్ల మన దాంపత్య జీవితంలో నేను చాల పొరపాట్లు చేసుంటాను వాటిని మీరు క్షమించ ప్రార్థన. గాని ఆ పొరపాట్లను నేను తెల్సి చేసినవికావు నేను మీ స్థాయికి సరిపోయినంత చదువు చదువుకోలేదు. మీకు ప్రియమైన జానకి, మనోరమలంత చలాకీతనం గడుసరితనం నాలో లేవు. మీకు నేను చాలా విధాల అసంతృప్తి కల్గించేను. నాకు చేతయినంతమట్టుకు మీకు ప్రియంగానే ప్రవర్తించాను. గాని మీకు సంపూర్ణ ఆనందాన్ని కల్గించలేకపోయేను దానికి నేను బాధ్యురాలను కాను. నేను చేసే ప్రతి పనిని మీరు మరో దృక్పథంతో చూసేరు. ప్రతిచేష్టని జానకి మనోరమలతో పోల్చి చూసుకున్నారు. అందుకే మీకా అసంతృప్తి ఇంతకూ అది నా దౌర్భాగ్యం. నాకు తెలుసు మీరు వాళ్ళని ప్రేమించలేదని - కాని వాళ్ళ ఆకర్షణ. వాళ్ళ ప్రభావం మిమ్మల్ని వదిలి లేదు. అందుకే మన దాంపత్య జీవితంలో అప్పుడప్పుడు చిన్నచిన్న తుఫానులు చెలరేగేవి. ఇంతకీ నన్ను మీరు నిర్మల దృష్టితో చూడలేకపోయారు. మీ మనో చాంచల్యాన్ని కొంతమట్టుకు నాపైన ఆరోపించేవారు.

మీ భావాలో ప్రతికే నన్నూ శంకించేవారు. మొదట్నుంచి నన్ను ఓ చులకన దృష్టితోనే చూసేవారు. అందుకే నా చిన్న తప్పులుకూడ గొండంత నేరాలుగా మీకగుపించేవి ఇంతకీ ఇదంతా నా దురదృష్టం

మీ రిన్నాళ్ళు నన్ను యెన్నివిధాల పీడించినా

# ముత్యాల సరాలు

## వెతల జీవితంలో వేయి దీపాలు

ఉదయ సంధ్యలో దిక్కులు తెలుపును. పులుముకుంటున్నప్పు నిద్రలేచే మామూలు మానవుడికి ఏ ప్రపంచమూ శాంతి ప్రసాదించలేదు. ఒకవైపు చింకిరిబట్టలతో, వెన్నంటిన డొక్కలతో బావురుమని ఏడుస్తున్న బిడ్డలు నరాల బలహీనతతో చీకాకునే గంజిగా కాస్తూ కని పించే బక్కచిక్కిన భార్య. పనిలోకి ఆలస్యమైందని ఆగ్రహం కురిపిస్తూ, ఇదివరకు పిండు కోగా మిగిలిన నెత్తురు పీల్చాలని ప్రయత్నంచేసే యజమాని — వీటితో చీకిపోయే మామూలు మానవుడికి మనశ్శాంతి దొరకడం ఇసుకపిండి తైలం తీయడంలాంటి అసాధ్యం. సైరన్ కూతతో బయటపడి, వీధుల్లో అదృష్టవంతుల విన్యాసాలు చూసి, కొంప చేరగానే ఎదురయ్యే ఆకలి సంసారం మదిలో మెదలగా, కడుపుతిప్పి కళ్ళు తిరిగి అడకత్తెరలో పోకచెక్కలా సతమతమైపోయే మామూలు మానవుడికి మనశ్శాంతి లభించడం కుందేటికొమ్మును సాధించడం లాంటి అసాధ్యం.

ఎటుచూసినా కాటుకచీకటి బ్రతుకు. ఏ వైపుచూసినా వెలుగులేని వెతల జీవితం. నలు దిక్కులా నిరాశాపిశాచాలూ, పేదరికం భూతాలూ, కోరలు చాచి నిన్ను చుట్టుముట్టితే నిలువునా నీరైపోయి నిలబడే ఓ నేస్తం! నీకో శుభవార్త. నీ కోసం. నీ వెతల జీవితంలో వేయి దీపాలు వెలిగించి, నీ కాటుకచీకటి బ్రతుకులో కోటి భాస్కరుల ప్రకాశాన్ని కలిగించి, నిన్ను పరిమికొడుతున్న పిశాచాల కోర లూడబెరికి, నిన్ను ప్రశాంత వాతావరణంలో ప్రవేశింపజేయా లని, నీ స్థానంలో నీకంటే క్రూరంగా హింసించబడి నీ కొరకు తన ప్రాణాలర్పించిన ఒక త్యాగమూర్తి ఉన్నాడు అయన పేరు యేసుక్రీస్తు నీవు అసాధ్యమని భ్రమించిన ఆ అపూర్వ శాంతిని నీలో ప్రత్యక్షంగా ప్రతిష్ఠాపించాలని దేవుడు యేసుక్రీస్తుగా అవతరించాడు. నీవుచేయ వలసిందల్లా అయన నీ కోసమేనని విశ్వసించడం. ఆయన్ని నమ్మి కడగండ్ల నీ జీవితంలో కమ్మని శాంతిని చవిచూడు నేస్తం. యేసుక్రీస్తు నీవాడైతే నీ బ్రతుకులోనుండి చీకటి కూకటి వేళ్ళతో పెళ్ళగింపబడి నీ ఆకటి సంసారబాధల మధ్యలోనే — అనంతానందానుభూతు లనుభవిస్తావు

*మరుసటివారం మీ కోసం మరొక ముత్యాలసరం.*

— యస్. జయకుమార్రావు, ఎం. ఏ.

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబుల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా బైబుల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడా మావే.

ఇదే అడ్రస్:
**ఎస్. జాన్ డేవిడ్**
**నిరీక్షణ**
పోస్టు బాక్సు: 320
గుంటూరు-4.

and Gospel Message Inserted by S. John David Chilakaluripet, Guntur Dst.

నేనంత పట్టించుకోలేదు. గాని యీ మధ్యన మన మధ్య పోట్లాటలు మరింత ఎక్కువయ్యేయి. దానికి బాధ్యులెవరో నేను నిర్ణయించలేను. మీలో అసంతృప్తి ప్రబలిపోయింది. ఆఖరుకి నన్ను కొట్టడానికి కూడా సాహసించేరు. అకారణంగా మీకెందుకా ఆవేశం? ఇంకా నేను మీ దగ్గరుంటే కొన్నాళ్ళకి ఇంకే అఘాయిత్యమో చేస్తారని నా భయం. అందుకే పిల్లలిద్దర్ని తీసుకుని వెళ్ళిపోతున్నాను. ఈ హక్కు నాకెవరిచ్చారని మీరడగవచ్చు. పిల్లలిద్దరూ చాల చిన్నవాళ్ళు. జ్ఞానమొచ్చేంతవరకు వాళ్ళకు తల్లే కావాలి మీరు ఆ చిన్నపిల్ల లిద్దర్నీ పెంచలేరు. మీ ఉద్యోగం, కాంపులు. స్వేచ్ఛకి వాళ్ళు అంతరాయంగా వుంటారు. నేను తల్లినికాబట్టి ఆ బాధలెలాగో పడతాను.

నేను మా అన్నయ్య వద్దకు వెళ్తున్నాను. మీరు దయచేసి మా అన్నయ్యకి ఏమీ ఉత్తరం వ్రాయకండి. నన్ను తీసుకుని రావడానికి ప్రయత్నించకండి. కారణమేమంటే, మొదట్లో మీ సౌకర్యాలు చూడడానికి అందుబాటులో నేను లేకపోయేసరికి మీకు బాధగా ఉండొచ్చు-కాని క్రమేపీ ఆ ఇబ్బంది తొలగిపోతుంది. మీరు స్వయంగా వచ్చి, నన్ను తిరిగి రమ్మంటే, రాను' అని చెప్పేంత ధైర్యం నాకు లేదు. నేను తిరిగి వచ్చినా, మళ్ళీ మన పాత కథే మొదలౌతుంది. అందుచేత దయచేసి ఆ ప్రయత్నం చేయకండి. మీకు నానుంచి విడాకులు కావలిస్తే నేనేమీ అడ్డురాను. మీరు ఏ మనోరమనో, జానకినో చేసుకోవచ్చు. నా లక్ష్యం తరం ఏమిలేదు. కనీసం మరో దాంపత్యంలో మీకు కావల్సిన సంపూర్ణత లభించొచ్చు. నకు విడాకులు అక్కర్లేదు. నాకు యీ జన్మకీ అనుభవం చాలు.

నేను మళ్ళీ చదువుకుంటాను. నా కాయకష్టంలా బ్రతకడానికి ప్రయత్నిస్తాను. నేను నా కాళ్ళమీద నిల్చేంతవరకు, నాకు మన పిల్లలికి మీరు ధన సహాయం నెల నెలా చేస్తే సంతోషిస్తాను. మా అన్నయ్య బ్రతుకు అంతంత మాత్రమే - అందుకే మిమ్మల్ని విధంగా ప్రాధేయపడుతున్నా. నాకు ఉద్యోగం రాగానే మీరు డబ్బు పంపడం మాని వేయవచ్చు. ఎంత పంపించేది మీ యిష్టం.

ఇక ముందు మీ జీవితం స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నా నేను తెలిసో, తెలియకో ఈ నిర్ణయానికి వచ్చేను. మీకు దూరంగా బ్రతకడానికి ప్రయత్నిస్తున్నా. ఈ కొట్లాటలతో, చీదరింపులతో జీవితం గడపడం మనల్ని మనం మోసపుచ్చుకోడమే. పెండ్లి ఓ లాటరీ లాంటిది. అందరికీ బహుమతి లభించదు. ఏ కొద్దిమందికో తప్ప.

నా తప్పులను క్షమించ ప్రార్థన.

ఇట్లు,
కావేరి.

ఉత్తరం చదువడం పూర్తికాగానే- 'ఎంత పనిచేసేవు కావేరి" అని చేతుల్లో మొహం పెట్టుకొని 'ద్వేదం మొదలెట్టేడు ప్రసాద్. అలాగే ఆ కుర్చీలోనే యెప్పుడో కొంత రాత్రికి జోడైనా

